### తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే అని

# మరో మారు నిరూపితం

- ◆ మునుగోడు విజయం సీయం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం
- ◆ తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని మరోసారి స్పష్టమైంది
- ◆ బీఆర్ఎస్ జైత్రయాత్రకు మునుగోడు గెలుపే నాంది కానుంది
- ◆ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, కెరటం న్యూస్**

మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపొందడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు హర్షం వ్యక్తం చేశారు. మునుగోడు విజయం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వం పైన ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని, గత కొంతకాలంగా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ఎప్పటికీ ధర్మంమే గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు మునుగోడు గెలుపే నాంది కానుందని, దేశ రాజకీయాలలో ముందుకు నడిచేందుకు మునుగోడు విజయం ద్వారా ప్రజలు తమ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

దేశ రాజకీయాల్లో కూడా సీయం కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ఖచ్చితంగా ప్రధాన పాత్ర పోషించనుందని, ఈ దేశానికి తెలంగాణ ఒక దిక్సూచిగా నిలవనుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, తెలంగాణలో ఉన్నది టీఆర్ఎస్ మాత్రమే అని మరోసారి నిరూపితమైందన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన ఖమ్మం ప్రజాప్రతినిధులకు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, టీఆర్ఎస్ శ్రేణులకు పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. మునుగోడులో విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



**ఖమ్మం నగరంలో తెరాస శ్రేణుల భారీ ర్యాలీ..**

మునుగోడు ఉపఎన్నికల్లో తెరాస అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును పురస్కరించుకుని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఖమ్మం నగర కమిటి అధ్వర్యంలో నగరంలో మోటార్ సైకిల్స్ తో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. శ్రేణులు ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాలుస్తూ.. మిఠాయిలు తినిపించుకుంటు సంబరాలు జరుపుకున్నారు. అన్ని ప్రధాన కూడళ్లో బాణసంచా కాల్చి జై తెలంగాణ.. జై కేసీఅర్.. జై పువ్వాడ అంటూ నినాదాలు చేశారు. వీడియోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయం నుండి ఇల్లందు సర్కిల్, కలెక్టరేట్, జడ్పీ సర్కిల్, జమ్మిబండ, చెరువు బజార్, బొనకల్ క్రాస్ రోడ్, చర్చ్ కాంపౌండ్, జహీర్ పురా పార్క్, కిన్నెరసాని, గాంధీ చౌక్, పీఎస్ఆర్ రోడ్, గుంటి మల్లేశ్వరస్వామి దేవాలయం, నయాబజార్, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ పాత బస్ స్టాండ్, పాత ఎల్ఐసీ ఆఫీస్ మీదగా తెరాస జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు.



## చంద్రుగొండలో విజయోత్సవ సంబురాలు

**శామ్, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల గెలుపు సంబరాలు మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో మునుగోడు బీఆర్ఎస్ పార్టీ గెలుపుతో బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు మేళ తాళాలతో అభిమానులు ఉద్యమకారులు బాణాసంచా కాల్చి ఆటపాటలతో నృత్యం చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు జిల్లా కోఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గాదె శివప్రసాద్, చాపల మడుగు లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల నాయకులు భూపతి రమేష్, ఉద్యమకారులు ఎస్కే అబ్బాస్, కళ్లెం వెంకటేశ్వర్లు, కొండ, అళ్లకుంట రాందాస్, సిద్దెల పుల్లయ్య, పిడమర్తి వెంకటేశ్వర్లు, చాపల మడుగు నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, సయ్యద్ దావూద్ మియా, సయ్యద్ బుజ్జి, తేజావత్ హరీష్, గాలం రవి, ఇమ్మడి ముతేశ్వరావు, జగన్, కెక్కర్ల వెంకటేశ్వర్లు, గోసుల వెంకటరావు, బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు, అభిమానులు, నాయకులు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ వెంటే మునుగోడు

- ◆ అధర్మం పై ధర్మం విజయం
- ◆ ప్రజాస్వామ్యం గెలిచింది
- ◆ ఏ ఎన్నిక వచ్చినా టీఆర్ఎస్‌దే గెలుపు
- ◆ కుట్రదారులకు చెంప పెట్టు
- ◆ అభివృద్ధి కి బ్రహ్మరథం
- ◆ కేసీఆర్ భరోసాతో చరిత్రాత్మక తీర్పు
- ◆ టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, నవంబర్ 6(కెరటం న్యూస్)**

తెలంగాణాలో ఏ ఎన్నిక వచ్చినా టీఆర్ఎస్ దే గెలుపని, యావత్ సమాజం కేసీఆర్ వెంటేనని మునుగోడు విజయంతో మరోసారి రుజువైందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.మునుగోడు లో ప్రజాస్వామ్యాన్ని అందలం ఎక్కించారని అన్నారు. ప్రత్యర్థి పార్టీపై టీఆర్ఎస్ ధర్మ పోరాటం చేసి,అధర్మ%శీ% పై విజయదుందుభి మోగించిందని అన్నారు.

సీఎం కేసీఆర్ భరోసాతో మునుగోడు ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభంజనాన్ని ముందుగా ఊహించిందేనని ఎంపీ నామ చెప్పారు.ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి అహంకారం ఓడి ,మునుగోడు ప్రజల ఆత్మ గౌరవం గెలిచిందని అన్నారు.ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలతో నియంతృత్వంతో వ్యవహరించినా టీఆర్ఎస్



అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఈ తీర్పు చెంప పెట్టులాంటిదని అన్నారు.మొదటి రౌండ్ నుంచి మంచి ఆధిక్యాన్ని ప్రదర్శించి ఘన విజయంతో విజయకేతనం ఎగురవేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్నట్లు నామ పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగకుండా టీఆర్ఎస్ కు పట్టం కట్టిన మునుగోడు ఓటర్లకు అభినందనలు అన్నారు.మునుగోడు ఫలితంతో దేశంలో బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమై %శీ%దన్నారు.కేవలం డబ్బు , అహంకారం తో పదవికి రాజీనామా చేసి, పార్టీకి ద్రోహం చేసిన ప్రత్యర్థికి మునుగోడు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.ప్రత్యర్థి పార్టీలు చేసిన ప్రలోభ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టి, కేసీఆర్ కు మునుగోడును బహుమానంగా ఇచ్చారని నామ అన్నారు. మునుగోడు ప్రజలు కేసీఆర్ ను గుండెల్లో పెట్టుకొని పార్టీని కాపాడుకున్నారని అన్నారు. ఏది ఏమైనా మునుగోడులో ధర్మమే గెలిచిందన్నారు. దేశ్ కీ నేత కేసీఆర్ అని స్పష్టమైనదన్నారు.మునుగోడు విజయంతో టీఆర్ఎస్ వ్యాప్తంగా మరింత ఉత్సహం తో జైత్రయాత్ర కొనసాగిస్తుందని తెలిపారు.ఈ ఎన్నికల్లో బీజేపీ పై ఉన్న వ్యతిరేకత స్పష్టమై%శీ%దని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 8 ఏండ్లలో చేసిన కనీవినీ ఎరుగని అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. కేసీఆర్ పాలనకే జైకొట్టారని నామ అన్నారు .రానున్న కాలం లో ఏ ఎన్నిక వచ్చినా గెలుపు టీఆర్ఎస్ దేనని మునుగోడుతో స్పష్టమైనదని నామ అన్నారు.